అలరి
ALLARI

చెప్పుకోండి

1. 'భువన విజయం' ఎవరి ఆస్థానం?
2. సౌరవ్యవస్థలో ఆస్టరాయిడ్లు ఏయే గ్రహాల మధ్య ఉన్నాయి?
3. ఇత్తడి.. ఏయే లోహాల సమ్మేళనం?

పూరించండి

_at _lbow

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

ఒకటి తొలగించండి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Everybody

Ex : Body

సరిచూడండి

కళ్లకు రెప్పలు ఉన్నట్టే.. పనికి విశ్రాంతి ఉండాలి.

• రవీంద్రనాథ్ ఠాగూర్

చిన్నచూపు

కథ

ధర్మారం గ్రామంలో ఈశ్వరప్ప అనే పెద్ద రైతు ఉండేవాడు. తన భూమిలో మంచి దిగుబడిని ఇచ్చే పంటను పండించే వాడు. గ్రామంలో తెలివైన రైతుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. దాంతో అతనిలో గర్వం పెరిగిపోయింది. తనకంటే ఎక్కువ దిగుబడి సాధించడం ఎవరితరమూ కాదని ప్రగల్భాలు పలికేవాడు. మిగతా రైతులను చిన్నచూపు చూసేవాడు. అంతేకాదు, తోటి రైతులు ఎవరైనా సహాయం కోసం తన దగ్గరికి వస్తే.. వారిని సూటిపోటి మాటలతో బాధించే వాడు. అంతేకాకుండా చెరువు నుంచి వచ్చే నీటిని ఇతరుల పొలాల్లోకి వెళ్లకుండా చేసేవాడు. ఇలా ఉండగా.. ఈశ్వరప్ప ఒకరోజు అర్ధరాత్రి తన పొలం దగ్గర కాపలా ఉన్నాడు. ఆ సమయంలో అతణ్ని ఓ తాచుపాము కాటేసింది. కాసేపట్లోనే నోటి నుంచి నురుగలు కక్కుకుంటూ కిందపడి పోయాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన పక్కపొలం రైతు జరిగినదంతా గమనించాడు. కేకవేసి ఇంకొంతమంది రైతులను పిలిచాడు. అంతా కలిసి హుటాహుటిన ఈశ్వరప్పను దగ్గర్లోని దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు చికిత్స అందించారు. సరైన సమయంలో తీసుకొచ్చారని, ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. స్పృహలోకి వచ్చిన ఈశ్వరప్ప.. తనను కాపాడిన రైతులకు కృతజ్ఞతలు చెప్పాడు. ''మీరు చిన్నరైతులని మిమ్మల్ని ఈసడించుకున్నాను. అవేవీ మనసులో పెట్టుకోకుండా నాకు ప్రాణభిక్ష పెట్టారు. ఈ మేలు ఎప్పటికీ మరువలేను!'' అంటూ వారికి చేతులెత్తి నమస్కరించాడు. అప్పటి నుంచి ఈశ్వరప్ప ఊరిపొలిమేరదరితో కలిసి మెలిసి ఉండసాగాడు. వ్యవసాయంలో రైతులకు తగిన సలహాలు ఇవ్వసాగాడు.

నీతి: ఎంత గొప్పవారు అయినా.. గర్వం పనికిరాదు.

• యాడవరం చంద్రకాంత్ గౌడ్

జవాబులు

బొమ్మలు : 1. తిరుగుబోతుతనం, 2. ఆంగారకుడు–బృహస్పతి, 3. దాగు, జంట.

పూరించండి : EAT, ELBOW

జతచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com

టైమ్ టైమ్

Hot cross buns!
Hot cross buns!
One a penny,
two a penny.
Hot cross buns!
If you have no
daughters,
Give them to
your sons!
One a penny,
two a penny.
Hot cross buns!



విటిస్ స్కెచ్స్

బి. అశోక్, జహీరాబాద్

ఫన్ ట్విస్టర్స్

Cooks cook cupcakes quickly.

మిషన్ భగీరథ సక్సెస్ కథ ఇదీ..!

- పాలేరు ఇన్‌టేక్ వెల్ నుంచి జీళ్లచెరువు డీడబ్ల్యూటీపీకి పైప్‌లైన్
- పల్లెల్లో మంచినీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం
- గ్రామగ్రామాన వాటర్‌ట్యాంక్‌ల నిర్మాణాలు
- ప్రతి ఇంటికీ ఉచితంగా నల్లా కనెక్షన్లు
- వేసవిలోనూ పుష్కలంగా 'శుద్ధజలం'

పాలేరు రిజర్వాయర్ వద్ద ఇన్‌టెక్ వెల్

కూసుమంచి, అక్టోబర్ 12: ఉమ్మడి పాలనలో తాగడానికి గుక్కెడు నీరు లేక ప్రజలు ఇబ్బందిపడ్డారు. వీధి పంపుల వద్ద గంటల కొద్దీ తాగునీటి కోసం నిరీక్షించారు. కిలోమీటర్ల దూరంలోని మంచినీటి బావుల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకున్నారు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా 'మిషన్ భగీరథ' పథకం అమలు చేశారు. ఇప్పుడు ఇంటింటికీ శుద్ధ జలం అందుతున్నది. దీనిలో భాగంగా పాలేరు మిషన్ భగీరథ ఇన్‌టేక్ వెల్ నుంచి 12 మోటార్ల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లోని 30 మండలాల పరిధిలోని 7 లక్షల కుటుంబాలకు శుద్ధజలం సరఫరా అవుతున్నది. కేంద్రం పరిధిలో మొత్తం 1,050 మంచి నీటి ట్యాంకులు ఉన్నాయి. రోజుకు 125 క్యూసెక్కుల సాగర్ జలాలను ఇరిగేషన్ అధికారులు 'మిషన్ భగీరథ'కు కేటాయించారు. పాలేరు ఇన్‌టేక్ వెల్ నుంచి పాత వరంగల్ జిల్లాతోపాటు తిరుమలాయపాలెం మండలానికి శుద్ధజలం తరలించేందుకు అధికారులు 540 కిలోవాట్స్ సామర్థ్యం, 724 హెచ్‌పీ కలిగిన ఆరు భారీ మోటర్లు, జీళ్లచెరువు డబ్ల్యూటీపీ పరిధిలో 180 కిలోవాట్ల సామర్థ్యం, 240 హెచ్‌పీ కలిగిన ఆరు మోటర్లు ఏర్పాటు చేశారు.



700 ఆవాస ప్రాంతాలకు నీరు అందించే మోటర్లు

జీళ్లచెరువు నుంచి 370 గ్రామాలకు తాగునీరు

పాలేరు రిజర్వాయర్ నుంచి పంపుసెట్స్ ద్వారా రా వాటర్‌ను జీళ్లచెరువు దగ్గర గుట్టపై నిర్మించిన ట్యాంక్‌లకు తరలిస్తూ అక్కడ ట్రీట్ చేసి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ప్రధాన పైప్‌లైన్ ద్వారా గ్రామాలకు సురక్షిత నీటిని తరలిస్తున్నారు. జీళ్లచెరువు నుంచి 370 గ్రామాలకు రోజుకు (90 ఎంఎల్‌టీ) 9 కోట్ల లీటర్ల నీటిని అందిస్తున్నారు. కూసుమంచి మండలంలోని 79 గ్రామాలు, నేలకొండపల్లిలోని 37, ఖమ్మం రూరల్‌లోని 73, తిరుమలాయపాలెంలో 77, ఖమ్మం అర్బన్(రఘునాథపాలెం)లో 46, ముదిగొండ 32, చింతకాని మండలంలోని 26 గ్రామాలకు మంచినీటిని అందిస్తున్నారు. జీళ్లచెర్వు వద్ద ప్రత్యేకంగా నిర్మించిన ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, ఇంటేక్‌వాల్, సంపుల పైప్‌లైన్ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.

జీళ్లచెరువులోని డీడబ్ల్యూటీపీ

వైరాలోని గురుకుల పాఠశాల మిషన్ భగీరథ తాగు నీరు

ఏర్పాటు చేశారు. వీటిద్వారా అధికారులు ఖమ్మం కార్పొరేషన్‌కు మంచినీటిని అందిస్తున్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోనే 375 ఆవాస ప్రాంతాల్లో ఒక్కో ఇంటికీ ప్రతిరోజు 135 లీటర్లు, గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఒక్కొక్కరికి 100 లీటర్ల నీటిని అందిస్తున్నారు. మొత్తం 706 కిలోమీటర్ల మేర ప్రధాన పైపులైన్లు ఏర్పాటు చేశారు.

మాదిరిపురం డబ్ల్యూటీపీ పరిధిలో..

తిరుమలాయపాలెం మండలం మాదిరిపురం మిషన్ భగీరథ డబ్ల్యూటీపీ పరిధి నుంచి మండలంతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని సుమారు 300 గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతున్నది. అధికారులు పాలేరు నుంచి పైపల్‌లైన్ ద్వారా మాదిరిపురం వరకు రా వాటర్‌ను తరలిస్తున్నారు. మిషన్‌భగీరథ పథకంతో ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.

తాగునీటి సమస్యలకు తక్షణ పరిష్కారం

జిల్లా పరిధిలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తినా తక్షణ స్పందిస్తున్నాం. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నాం. పట్టణం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఎలాంటి సమస్య మా దృష్టికి వచ్చినా వెంటనే స్పందిస్తున్నాం. అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బంది సహకారం తీసుకుంటున్నాం. ఇప్పటికీ అక్కడక్కడా చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని పూర్తి చేసే పనుల్లో నిమగ్నమయ్యాం. – పుష్పలత, ఈఈ

ఎన్నికలపై నిఘానేత్రం

- పొరపాటు చేస్తే 'సీ విజిల్' యాప్‌లోనే ఫిర్యాదు
- పౌరుల బ్రహ్మాస్త్రం.. ఫ్లయింగ్ స్క్వాడ్‌తో అనుసంధానం
- సామాన్య పౌరులు సైతం ఫిర్యాదు చేసేలా యాప్ ఏర్పాటు
- ఫిర్యాదులపై స్పందించనున్న ఎన్నికల సంఘం అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ సత్తుపల్లి, అక్టోబర్ 12:ఎన్నికల వేళ పొరపాట్లు దొర్లకుండా ఉండేందుకు, ఎన్నికల కోడ్‌ను ఎవర్లైనా ఉల్లంఘిస్తే వెంటనే ఆ సమాచారాన్ని తెలియజేసేందుకు అందరికీ అందుబాటులోకి వచ్చేసింది 'నిఘానేత్రం'. అదే 'సీ విజిల్' యాప్. పౌరుల చేతిలో బ్రహ్మాస్త్రంగా ఉన్న మొబైల్ అప్లికేషన్.. ఫ్లయింగ్‌స్క్వాడ్‌తో అనుసంధానమై ఉంటోంది. ఎక్కడైనా, ఎవర్లైనా పొరపాటు చేస్తే దాని గురించి వెంటనే యాప్‌లో నేరుగా ఫిర్యాదు చేసేలా వెసులుబాటు కల్పించింది ఎన్నికల సంఘం. తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులు, నాయకులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే వాటిపై నేరుగా సామాన్య పౌరులు కూడా ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం అధికారులు ఈ యాప్‌ను రూపొందించారు. అలాగే ఎన్నికల ప్రచార సమయంలో అనుమతులు లేకుండా లౌడ్ స్పీకర్లు వాడినా, ఇతర నిబంధనలను ఉల్లంఘించినా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. కుల, మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, అనుమతులు లేకుండా ఎన్నికల ర్యాలీలు తీసినా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే వెసులుబాటును కల్పించారు. స్మార్ట్‌ఫోన్లు ఉన్నవారు ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని ఎన్నికలు జరుగుతున్న సమయంలో చుట్టుపక్కల జరుగుతున్న కోడ్ నిబంధనల ఉల్లంఘనలను పొందుపర్చవచ్చు. ఈ యాప్ ద్వారా ఫిర్యాదు అందిన తర్వాత 10 నిమిషాల వ్యవధిలోనే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని తగిన చర్యలు తీసుకుంటారు.

యాప్ ద్వారా నేరుగా ఫిర్యాదు..

స్మార్ట్‌ఫోన్లలో ' సీ విజిల్' యాప్ ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి కోడ్ ఉల్లంఘటనలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ప్లే స్టోర్‌కు వెళ్లి సీ విజిల్ యాప్ అని టైప్ చేస్తే 8.41 ఎంబీ ఉన్న ఈ యాప్ డౌన్‌లోడ్ అవుతుంది. అనంతరం భాషను ఎంచుకోమని వినియోగదారుడికి సూచిస్తుంది. భాషను ఎంచుకున్న అనంతరం వివిధ నిబంధనల తెలియజేసి అంగీకరిస్తున్నట్లుగా టిక్ చేయమని సూచిస్తుంది. అనంతరం 'సీ విజిల్ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా' అనే యాప్ సెల్‌ఫోన్ స్క్రీన్‌పైకి వస్తుంది. ఆ తర్వాత వినియోగదారుడి సెల్‌ఫోన్ నంబర్ ఎంటర్ చేయమని సూచిస్తుంది. సెల్ నెంబర్ ఎంటర్ చేసిన తర్వాత సంబంధిత సెల్ నంబర్‌కు ఎలక్షన్ కమిషన్ నుంచి ఎస్ ఎంఎస్ ద్వారా 4 నంబర్లు గల ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేసిన అనంతరం వినియోగదారుడికి సంబంధించిన పూర్తి వివరాలు సెల్ నంబర్‌పై ఉన్న పూర్తి వివరాలు, వినియోగదారుడి అడ్రస్, పిన్‌కోడ్ నంబర్, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం వంటి పూర్తి వివరాలు పొందుపర్చబడుతాయి. అనంతరం యాప్‌లో వినియోగదారుడి వివరాలు ఓపెన్ అయ్యి ఫొటో, వీడియో, ఆడియో అనే మూడు లోగోలు కన్పిస్తాయి. వినియోగదారుడు తన ప్రాంతంలో జరిగిన కోడ్ ఉల్లంఘటనలపై ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో లోగోను బట్టి ఎంచుకొని అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్‌లోడ్ అయిన అనంతరం పంపిన ఫిర్యాదు నేరుగా ఎన్నికల సంఘానికి చేరుతుంది. ఎన్నికల సంఘం పరిశీలించిన అనంతరం సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, లేదా కలెక్టర్‌కు, లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేర్చి పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు చేపడతారు.

నిఘా కెమెరా లాంటి యాప్..

ఎన్నికల సమయంలో సీ విజిల్ యాప్ నిఘా కెమెరాలా పనిచేస్తుంది. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు.. అధికార దుర్వినియోగం చేసిన ఎవరి మీదైనా ఫిర్యాదు చేయవచ్చు. ఓటర్లకు డబ్బులు ఇచ్చినా, మద్యంపెట్టినా పనిష్మెంట్ అవుతుంది. వీడియో లేదా ఫొటోలను వెంటనే ఈ యాప్‌లో అప్‌లోడ్ చేసి లొకేషన్ పెడితే చాలు మన ఫిర్యాదు అధికారులకు చేరుతుంది. వారు వెంటనే రంగంలోకి దిగి చర్యలు తీసుకుంటారు.

–కొర్రా హుస్సేన్, సూరారం, జూలూరుపాడు

సీ విజిల్ యాప్ ఒక వజ్రాయుధం..

సీ విజిల్ యాప్ ఉంటే మన చేతిలో వజ్రాయుధం ఉన్నట్లే. ఎక్కడ అవినీతి జరుగుతున్నా దానిని వెంటనే స్మార్ట్‌ఫోన్లలో బంధించి ఈ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే చాలు అధికారులు రంగంలోకి దిగి చర్యలు తీసుకుంటారు. ఫిర్యాదు అందిన పది నిమిషాల వ్యవధిలోనే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుంటారు. మా కాలేజీలో కూడా ఈ యాప్ గురించి అవగాహన కల్పించారు.

–జూపాక రాగమయి, ఎంబీఏ విద్యార్థిని, కొత్తగూడెం

ఖమ్మం ఎడ్యుకేషన్ : బతుకమ్మ ఆడుతున్న మేయర్ నీరజ

బతుకమ్మకు పూజలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్, కరస్పాండెంట్ భూమేశ్‌రావు, కుర్రా సుమన్

ఖమ్మం రూరల్ : బతుకమ్మ వేడుకల్లో పాఠశాల విద్యార్థినులు

రఘునాథపాలెం : దానవాయిగూడెం ఎంజేపీలో..

పాఠశాలల్లో పూల పండుగ..

- బతుకమ్మలను పేర్చి ఆడిపాడిన విద్యార్థులు, ఉపాధ్యాయులు
- గౌరమ్మలకు ప్రత్యేక పూజలు

తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా భావించే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని గురువారం ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తుగా పూలపండుగను సంబురంగా జరుపుకున్నారు. పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో చివరి రోజు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో రకరకాల ఆకృతులతో బతుకమ్మలను పేర్చారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చద్ద బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడారు. పాఠశాలల ఆవరణాలన్నీ పూలపండుగతో సందడి నెలకొంది. అనంతరం ఆయా బతుకమ్మలను కాల్వలు, చెరువులలో నిమజ్జనం చేశారు. – నమస్తే నెట్‌వర్క్

వేంసూరు: బతుకమ్మ చుట్టూ తిరుగుతూ కోలాటమాడుతున్న విద్యార్థినులు

ఖమ్మం ఎడ్యుకేషన్ : నిర్మల్ హృదయ్ పాఠశాలలో

ఖమ్మం పబ్లిక్ స్కూల్‌లో

టేకులపల్లి : బతుకమ్మలతో టీచర్స్, పిల్లలు

జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

సత్తుపల్లి :బతుకమ్మలతో చిన్నారులు